క్లుప్తంగా

గణపతి హోమం



మరికల్: ఎక్లాస్‌పూర్ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం గణపతి హోమం నిర్వహించారు. అదేవిధంగా వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు లక్ష్మీనరసింహస్వామికి జలాభిషేకం చేశారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గణపతి హోమంలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో పూజారులు శివుడు, నరసింహులు పాల్గొన్నారు.

సన్మానం

ఊట్కూరు: జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానని టీయూడబ్ల్యూజేహెచ్143 నూతన జిల్లా అధ్యక్షులు ఆనంద్‌గౌడ్ అన్నారు. మంగళవారం ఊట్కూరులో ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు సూర్యప్రకాశ్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ కృష్ణార్జున్‌రెడ్డి, పీఆర్‌టీయూ జిల్లా గౌరవాధ్యక్షులు లక్ష్మారెడ్డి, ప్రెస్‌క్లబ్ మండలాధ్యక్షులు ప్రతాప్‌రెడ్డి, జర్నలిస్టులు పాల్గొన్నారు.

మాగనూర్: మండల పరిధిలోని వడ్వాట్ గ్రామానికి చెందిన రాకేష్‌రెడ్డి అగ్నివీర్‌కు ఎంపికవ్వడంతో మంగళవారం గ్రామానికి చెందిన పెద్దలు, వివిధ పార్టీల నాయకులు, యువకులు ఘనంగా పూలమాల, శాలువలతో సన్మానించారు. మాజీ సర్పంచ్ రవీందర్ , గోవర్ధన్‌రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, కిష్టప్ప, నర్సిములు, మల్లేష్, హన్మంతు, ఎల్లాగౌడ్ పాల్గొన్నారు.

ముగిసిన గడువు

నర్వ: డీసీసీబీ ద్వారా రైతులు తీసుకున్న దీర్ఘకాలిక రుణాలను తిరిగి చెల్లించేందుకు చేపట్టిన ఏకకాల రుణ పరిష్కారం గడువు ముగిసినట్లు చైర్మన్ బంగ్లా లక్ష్మీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని ఆయా గ్రామాల రైతులు దాదాపు రూ. 11 లక్షలకు పైగా రుణాలను ఏక కాల పరిష్కారంలో చెల్లించారన్నారు. దీంతో వారిని పీఏసీఎస్ వద్ద శాలువాలతో సన్మానించారు. సర్పంచ్‌లు అరవింద్ రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్‌లు వెంకటేశ్వర్‌రెడ్డి, పల్లె శేఖర్, లింగన్న, రాములునాయక్, మహేశ్వర్‌రెడ్డి, రైతు సమితి మండల కో ఆర్డీనేటర్ మండ్ల చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

పనులు పూర్తిచేయాలి



నర్వ: బడుల బాగుకోసం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు మన బడి పనులను వెంటనే పూర్తిచేయాలని ఎంఈఓ లక్ష్మీనారాయణ అన్నారు. మంగళవారం పెద్దకడ్మూర్ గ్రామంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పనులను పర్యవేక్షించారు. డైనింగ్‌హాల్ నిర్మాణం, తాగునీటి ప్లాట్‌ఫామ్, విద్యుత్ పనులు, ఇతర మరమ్మత్తు పనులతో పాటు మరుగుదొడ్ల నిర్మాణాలను పరిశీలించారు. త్వరగా పనులు పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని కోరారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం నర్సిములు, సీఆర్పీ నర్సిములు, ఉపాధ్యాయులు లక్ష్మీకాంత్, నరేష్, తదితరులున్నారు.

లోన్‌యాప్‌లపై అప్రమత్తత అవసరం

అమరచింత: వివిధ రకాలుగా ప్రజలకు యామమాటలు చెప్పి వారి నుంచి డబ్బులు, బంగారు నగలను దోచక్లే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్‌ఐ శివనాగేశ్వర నాయుడు అన్నారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ కార్యాలయ ఆవరణంలో తహసీల్దార్ అధ్యక్షతన సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో లోన్‌యాప్ ద్వారా మోసాలు అధికంగా జరుగుతున్నాయని తెలిపారు. ఎవరూ మనకు ఉచితంగా డబ్బులు ఇవ్వరని, అత్యాశకు పోయి లోన్‌యాప్‌ల బారిన పడుకుండా జాగ్రత్త పడాలని సూచించారు. అలాంటి ఫోన్‌కాల్స్ వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ద్విచక్ర వాహనాలను నడిపే వారు తప్పనిసరిగా హెల్మెంట్ వాడాలన్నారు. రోడ్డు భద్రత నియమాలను పాటించాలని, వాహనదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్‌లతో పాటు సంబంధిత పత్రాలను వెంట ఉంచుకోవాలని కోరారు. మైనర్లకు వాహనాలను ఇస్తే యాజమానులకు శిక్షలు తప్పవని హెచ్చరించారు. బ్యాంక్ అధికారుల మంటూ ఎవరైన ఫోన్‌చేసి మీ బ్యాంక్ అకౌంట్ నంబర్, ఏటీఎం కార్డు పిన్ నంబర్ అడిగితే చెప్పరాదన్నారు. అనంతరం తహసీల్దార్ చాంద్ పాషా మాట్లాడుతూ అపరచితులతో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

జములమ్మ ఉత్సవాలు

అమరచింత: మండల కేంద్రంలో మంగళవారం జములేశ్వరి మాత ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. అమ్మవారి ఆలయానికి భక్తులు తండోపతండాలుగా హాజరై అమ్మవారికి పొటేళ్లను బలి ఇచ్చి తమ మొక్కులను తీర్చుకున్నారు. అమ్మవారి ఆలయంలో భక్తులు పూనకాలతో ఊగిపోతు జోగులే జోకో అంటు శివసత్తులు నాట్యం చేశారు. ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ఆలయ కమిటీ అధ్యక్షుడు మంగలి నరసింహులు సౌకర్యాలను కల్పించారు.

లింగంపల్లి.. జనసంద్రం

- ఘనంగా ఎల్లమ్మ బోనాలు
- మొక్కులు చెల్లించుకున్న భక్తులు



చెర్నకోలతో భక్తురాలు



బోనాలతో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న భక్తులు



బోనంతో మహిళలు

నారాయణపేట రూరల్ : గ్రామీణ ప్రజల ఆరాధ్యదైవమైన ఎల్లమ్మతల్లి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. దీంతో జిల్లాలోనే అత్యంత ప్రత్యేక కలిగిన లింగంపల్లి మంగళవారం జనసంద్రంగా మారింది. అమ్మవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. ఉమ్మడిజిల్లాలోని వివిధ ప్రాంతాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి వలసజీవులు తరలివచ్చారు. ఎడ్లబండ్లు, ప్రైవేటు వాహనాల్లో భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ ఉత్సవాలు మరో ఐదు వారాల పాటు కొనసాగనున్నాయి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ఆలయ పరిసరాల్లో కొత్త కుండలో ఉడకపెట్టిన అన్నం, వంకాయ, ఉలిగడ్డ కూరలతో వండిన నైవేద్యాన్ని అమ్మవారికి సమర్పించారు. కోడి, మేక, గొర్రెలను బలిచ్చి, కల్లును ప్రసాదంగా సేవించారు. అంతకుముందు ఆలయం బయటి నుంచి పోలీసులు వరుస క్రమంలో భక్తులను అమ్మవారి దర్శనానికి పంపించారు. ఎంపీపీ అమ్మకోళ్ల శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్‌లు బాలప్ప, సాయిరెడ్డి, సిద్దుచౌహాన్‌లలతో పాటు వివిధ పార్టీల నాయకులు తరలివచ్చారు. సీఐ రవిబాబు, ఎస్‌ఐ సురేష్‌గౌడ్ భద్రతా చర్యలు చేపట్టారు. జాతర సందర్భంగా ఆడపిల్లలను జోగినిలుగా మార్చకుండా శిబిరం ఏర్పాటు చేసి, మూఢనమ్మకాలు, బాల్యవివాహాలు తదితర చట్ట విరుద్ధ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. కోటకొండ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్యశిబిరం ఏర్పాటు చేశారు.

ఊట్కూరు: మండలంలోని ఊట్కూరు, బిజ్వార్ గ్రామాలలో ఘనంగా ఎల్లమ్మ జాతరను మంగళవారం నిర్వహించారు. చిరు వ్యాపారులు దుకాణాలు ఏర్పాటు చేశారు. సర్పంచ్ సూర్యప్రకాశ్ రెడ్డి, సావిత్రమ్మ, ఎంపీటీసీ హనుమమ్మ, పూజారులు శంకర్‌గౌడ్, నాగేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

సాయమ్మ నోటికి తాళం

జాతర ఉత్సవాల్లో మొదటి రోజు సాయమ్మ నోటికి తాళం వేయడమే ప్రధాన ఘట్టం. మధాహ్నం 12.30గంటలకు అమ్మవారి భక్తురాలు సాయమ్మను మేళతాళాలు, బోనం కుండలతో వైభవంగా ఊరేగిస్తూ ఆలయానికి తీసుకుని వచ్చారు. సాయమ్మ శరీరానికి పుట్టం వేపాకును చుట్టి.. ముఖానికి కుంకుమ, పసుపుతో అలంకరణ చేశారు. ఈ సందర్భంగా ఆమె పూనకంతో ఊగిపోయింది. బైండ్లోలు గవ్వలదండ వేసి ఆమె నోటికి రాగితో కూడిన చువ్వతో తాళం వేయడం భక్తులందరిని అబ్బురపరిచింది. అనంతరం పెద్ద బోనం కుండతో కలిసి అమ్మవారి ఆలయం చుట్టు రెండు ప్రదక్షణలు చేసి పరుశురాముని సన్నిధికి తీసుకుని వెళ్లి తాళం తీశారు.

ధ్యానంతో మానసిక ఆరోగ్యం



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ప్రచార కర్త

మరికల్: ధ్యానం చేయడం వల్ల మానసిక ఆరోగ్యం లభించడంతో పాటు, ఏకాగ్రత, జ్ఞాపక శక్తి, ఆత్మస్థైర్యం పెరుగుతందని పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ ధ్యాన ప్రచార కర్తలు ఆంజనేయరెడ్డి, సత్యనారాయణరెడ్డిలు అన్నారు. మండలంలోని కన్మనూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం వారు ధ్యానం చేయడం వల్ల కలిగే ప్రయోజనలపై అవగాహన కల్పించారు. విద్యార్థులతో ధ్యానం చేయించారు. విద్యార్థులు చిన్న వయస్సులో ధ్యానం చేయడం వల్ల విద్యపై ఏకగ్రత పెట్టడమే కాకుండా భవిష్యత్‌లో ఎలాంటి వ్యాధులు రాకుండా కాపాడుకోవచ్చన్నారు. ప్రతిరోజు విద్యార్థులు గంట పాటు ధ్యానం చేయడం అలవర్చుకోవాలన్నారు. ఉపాధ్యాయులు కూడా వారికి అవగాహన కల్పించాలని తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎం లక్ష్మి, బసంత్ రెడ్డి, శ్రీనివాసులు, నిర్మల పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరికలు

మరికల్: మండల కేంద్రానికి చెందిన వివిధ పార్టీల నాయకులు మంగళవారం ఉపసర్పంచ్ శివ, నాయకులు బాలకిష్ట, శ్రీను ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారిని ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను చూసే కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుంచి బీఆర్‌ఎస్‌లో చేరుతున్నట్లు వారు తెలిపారు. ఎన్నికలలోపు మరిన్ని చేరికలు ఉంటాయన్నారు.

అల్పాహారం అందజేత

నారాయణపేట రూరల్ : పట్టణంలోని జిల్లా ఆస్పత్రి వద్దకు వచ్చే రోగులు, వారి బంధువులకు మంగళవారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా అల్పాహారం పంపిణీ చేశారు. క్లబ్ అధ్యక్షులు మొల్గాన్ జనార్దన్ సోదరుడు రంజిత్ మొదటి వర్ధంతి సందర్భంగా కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ వైస్ చైర్మెన్ హరినారాయణబట్టడ్, రవికుమార్‌గౌడ్, భీంచందర్, శ్రీనివాస్, కృష్ణమూర్తి, సదానంద్, అమరీష్, సురేందర్‌చారీ పాల్గొన్నారు.

‘ఉపాధి’సద్వినియోగం చేసుకోవాలి



పనులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ విజయలక్ష్మి

మద్దూరు: మద్దూరు, కొత్తపల్లి మండలాల్లో కొనసాగుతున్న ఉపాధి పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ విజయలక్ష్మి సూచించారు. మండలంలో ఎక్కడ మట్టి రోడ్లు అవసరమో సూచిస్తే కూలీల ద్వారా వేయించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. మంగళవారం కొత్తపల్లి మండలంలోని గోకుల్‌నగర్ నుంచి తిమ్మారెడ్డిపల్లి వరకు జరిగే మట్టిరోడ్డు పనులను ఆమె పరిశీలించారు. అలాగే నిడ్జింతలో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని పరిశీలించారు. గ్రామంలో జీపీ భవనంలో కాకుండా మరోచోటుకు క్యాంపును తరలించాలని సర్పంచ్ లావణ్యకు ఎంపీడీఓ సూచించారు. కార్యక్రమాల్లో ఉపాధి సిబ్బంది, కంటి వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

2న సర్వసభ్య సమావేశం

కృష్ణా: మండల పరిషత్ సర్వసభ్య సమావేశంను ఫిబ్రవరి 2న నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ శ్రీనివాసులు, ఎంపీపీ పూర్ణిమ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి హాజరవుతున్నారని, గౌరవ సభ్యులు, అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యం



అమ్మవారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

మక్తల్: రాష్ట్రంలోని గ్రామాల అభివృద్ధే తమ ప్రభుత్వ లక్ష్యమని, ముఖ్యమంత్రి కేసీఆర్ అందుకోసం ప్రత్యేక చొరవ చూపిస్తున్నారని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని దండు గ్రామం నుంచి నర్వ మండలం కల్వాల గ్రామం వరకు రూ.3 కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులను భూమి పూజ చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి, రాంలింగం తదితరులు పాల్గొన్నారు.

మాగనూర్: మండల పరిధిలోని నేరడగంలో నూతనంగా నిర్మించిన లక్ష్మమవ్వ దేవాలయంలో నూతనంగా అమ్మవారు, మారెమ్మవ్వ తల్లి విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. గ్రామస్తులు అందరూ కలిసి ఈ కార్యక్రమంను కనుల పండువగా నిర్వాహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులు ఆయనను శాలువ, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం సమీపంలోని శ్రీ పశ్చిమాద్రి మఠాన్ని ఎమ్మెల్యే సందర్శించారు. పీఠాధిపతి శ్రీ పంచమ సిద్ధలింగమహాస్వామి ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అశోక్‌గౌడ్, ఎంపీటీసీ ఎల్లారెడ్డి, ఈశ్వర్‌యాదవ్, వడ్డె అంజప్ప, వాకిటి మల్లేష, శివప్ప, కాలప్ప, కిష్టప్ప, శంకర్, సాయిబేన్న, కుర్మప్ప, తాయప్ప తదితరులు పాల్గొన్నారు.

వరిసాగుపై రైతులకు అవగాహన



కృష్ణా: మండంలలోని మురహర్‌దొడ్డిలో మంగళవారం మండల వ్యవసాయ అధికారులు తడి, పొడి పద్ధతిలో వరి సాగుపై అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ అధికారి సుదర్శన్‌గౌడ్ మాట్లాడుతూ ప్రస్తుతం రైతులు వరి సాగుకు చేస్తున్న పద్ధతిలో కర్చులు అధికంగా ఉంటాయన్నారు. అందువల్ల పొడి పద్ధతిలో సాగు చేస్తే అధిక దిగుబడి వస్తుందన్నారు. ఖర్చు కూడా తగ్గుతుందన్నారు. సర్పంచ్ దేవేంద్రప్ప, ఉప సర్పంచ్ తిమ్మప్ప, ఏఈఓ మానస, గ్రామ రైతులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



నారాయణపేట రూరల్ : వీరశైవ లింగాయత్ – లింగబలిజ సంఘానికి ఓబీసీ సాధించుకునేందుకు ఐక్యంగా పోరాటం చేద్దామని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు గందె రవికాంత్ అన్నారు. స్థానిక శివలింగేశ్వర దేవాలయంలో మంగళవారం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ల్యాబ్ శివకుమార్, అర్కంచి రవికుమార్, జగ్రం శివరాజ్, లిఖి రఘుబాబు, బర్మా నాగభూషణం, మల్లికార్జున్, శంకర్‌బాబు, మంగల్గిసచిన్ పాల్గొన్నారు.

పెరుగుతున్న విద్యుత్ వినియోగదారులు

- కొత్త కనెక్షన్‌ల కోసం దరఖాస్తు చేసుకుంటున్న వినియోగదారులు
- మండలంలో మొత్తం కనెక్షన్‌ల సంఖ్య 15,118



విద్యుత్ లైన్‌లు ఏర్పాటు చేస్తున్న సిబ్బంది

దామరగిద్ద: మండలంలో విద్యుత్ వినియోగం రోజురోజుకు పెరిగిపోతోంది. మండలంలో ఇప్పటి వరకు మొత్తం 15,118 విద్యుత్ కనెక్షన్‌లు ఉన్నాయి. వీటిలో వ్యవసాయ కనెక్షన్‌లు 5,589 కాగా, 9,529 డొమాస్టిక్ కనెక్షన్‌లు ఉన్నాయి. అదేవిధంగా గత మూడు నెలలుగా కొత్తగా 144 కనెక్షన్‌ల కోసం దరఖాస్తులు అందినట్లు అధికారుల చెబుతున్నారు. వీటిలో ఇప్పటి వరకు గృహ అవసరాలకు 67 కనెక్షన్‌లు, వ్యవసాయం 12, వ్యాపార కనెక్షన్ 8 లు అందజేశారు. మిగిలినవి పరిశీలనలో ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. మండలంలోని 30 గ్రామ పంచాయతీల పరిధిలో నిర్మించిన శ్మశాన వాటికల్లో విద్యుత్ సదుపాయం కల్పించాలంటూ పంచాయతీల ద్వారా దరఖాస్తులు అందాయి. వాటిలో 23 స్మశాన వాటికలకు డీడీలు చెల్లించారు. వీటిలో 17 స్మశాన వాటికలకు కనెక్షన్‌లు అందజేశారు. మిగిలిన వాటికి విద్యుత్ సదుపాయం పనులు వివిధ దశలలో ఉన్నాయి. విద్యుత్ లైన్‌ల పునరుద్ధరణ పనులు చేపడుతున్నారు.

కనెక్షన్‌లు పెరుగుతున్నాయి

విద్యుత్ వినియోగం అత్యవసరం కావడంలో రోజురోజుకు వినియోగదారులు పెరుగుతున్నారు. మండలంలో మొత్తం 15,118 విద్యుత్ కనెక్షన్‌లు ఉన్నాయి. కొత్తగా వివిధ క్యాటగిరిల్లో విద్యుత్ వినియోగానికి డీడీలు చెల్లించిన వారికి కనెక్షన్‌లు అందజేస్తున్నాం. మండలంలో అత్యధికంగా గృహ అవసరాలకు విద్యుత్ వినియోగం పెరిగింది.

–అనిల్‌కుమార్, ట్రాన్స్‌కో ఏఈ, దామరగిద్ద

చెరువులో మృతదేహం లభ్యం

నర్వ: మండలంలోని యాంకి చెరువులో మృతదేహం లభ్యమైన ఘటన మంగళవారం చోటు చేసుకుంది. ప్రత్యక్ష సాక్షులు, గ్రామస్తులు సమాచారం ఇవ్వడంతో పోలీస్‌లు ఘటనా స్థలానికి చేరుకోని మృతదేహాన్ని వెలికితీశారు. గ్రామానికి చెందిన బాబు(50)గా గుర్తించారు. మృతుడికి చాలా ఏళ్లుగా మూర్ఛ వ్యాధి ఉందన్నారు. సోమవారం బహిర్భూమికి వెళ్లినప్పుడు మూర్ఛ రావడంతో నీటిలో పడి ఉంటాడని గ్రామస్తులు అనుమానిస్తున్నట్లు ఎస్‌ఐ విక్రమ్ తెలిపారు. బాబు కుమారుడు చెన్నకేశవులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఘనంగా ఎల్లమ్మ రథోత్సవం



రథోత్సవంలో పాల్గొన్న భక్తులు



పేటలో ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

నారాయణపేట టౌన్ : సింగార్‌బేస్‌లో కొలువుదీరిన రేణుక ఎల్లమ్మ జాతర మహోత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేపట్టారు. భక్తులు, మహిళలు బోనాలతో మొక్కులు చెల్లించుకున్నారు. పళ్ళ బురుజు వద్ద ఆలయంలో భక్తులు మహా మంగళ హారతి చేపట్టారు.

కృష్ణా: కున్సిగ్రామంలో మంగళవారం రేణుకా ఎల్లమ్మ రథోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. ఆనవాయితీగా రథోత్సవంను నిర్వహిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ శంక్రమ్మ అంజప్పగౌడ్ తెలిపారు. ప్రధానంగా రథాన్ని కేవలం మహిళలు లాగడం ఇక్కడి విశేషం. అదేవిధంగా ఉత్సవాలకు వచ్చిన ప్రజలకు అన్నదాన కార్యక్రమంతో పాటూ యువకులకు ఆటల పోటీలు నిర్వహించారు. కర్ణాటక, మహారాష్ట్ర ప్రజలు అధికసంఖ్యలో హాజరయ్యారు. సర్పంచ్‌లు, భక్తులు పాల్గొన్నారు.

దామరగిద్ద: మండల కేంద్రంలోని ఎల్లమ తల్లి జాతర ఉత్సవాలు మంగళవారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఎల్లమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి దాత వన్నాడ వెంకటప్ప మంగళవారం భూమి పూజ నిర్వహించారు. జాతర సందర్భంగా సర్పంచ్ ఆశమ్మ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ఎంపీపీ నర్సప్ప, రైతు సమితి అధ్యక్షుడు ఈదప్ప, మాజీ ఎంపీటీసీ అశోక్, వెంకటప్ప, నారాయణ, చంద్రకాంత్, కన్కిరెడ్డి, గజలప్ప, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు. మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో నిర్మించిన ఆంజనేయ స్వామి ఆలయ పునరుద్ధరణకు దాత వన్నాడ వెంకటప్ప రూ.3.5 లక్షల నగదును ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. క్యాతన్‌పల్లి మైసమ్మ ఆలయ నిర్మాణానికి రూ. 21 వేలు స్థానిక నాయకులు అందజేశారు. దామరగిద్ద మైసమ్మ ఆలయ రూ.4 లక్షలతో నిర్మించన్నునట్లు తెలిపారు. దాత వెంకటప్పను ఆయా ఆలయాల కమిటీ సభ్యులు శాలువ పూల దండలతో సత్కరించారు. సత్యనారాయణ, మొగులప్ప, హన్మంతు బాబు పాల్గొన్నారు.

యువకుడిపై పోలీసులకు ఫిర్యాదు



ఎస్సైకి ఫిర్యాదు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

కోస్గి: టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, ఆయన సోదరుడు తిరుపతిరెడ్డిపై సోషల్ మీడియాలో ఓ యువకుడు తప్పుడు ప్రచారం చేస్తున్నాడని, అతడిపై కేసు నమోదు చేయాలని మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. నూతనంగా ఏర్పడిన కొత్తపల్లి మండల కేంద్రానికి చెందిన బాలుయాదవ్ తమ నేతలను కించపరుస్తూ ఫోటోలు పెట్టారని, సమగ్ర ఆధారాలు అందజేశారు. విచారణ జరిపి కేసు నమోదు చేయాలని ఎస్సై శ్రీనివాసులుకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. మండల అధ్యక్షుడు రఘువర్ధన్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్, మున్సిపల్ అధ్యక్షుడు బెజ్జు రాములు, కౌన్సిలర్లు గోవర్ధన్‌రెడ్డి, భానునాయక్, ఇద్రీస్, నాగపల్లి నరేందర్, జగన్మోహన్‌రెడ్డి, నర్సింహా, బాల్‌రాజ్, సలీం, గిరిప్రసాద్ రెడ్డితోపాటు పలువురు ఉన్నారు.

మద్దూరు: టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, ఆయన సోదరుడు తిరుపతిరెడ్డిపై అనుచిత వ్యాఖలు చేసిన వారిపై జెడ్పీటీసీ రఘుపతిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు నర్సింహా మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ సతీష్‌కు ఫిర్యాదు చేశారు. నాయకులు రమేష్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

హక్కులపై అవగాహన అవసరం



లింగంపల్లి గ్రామంలో మాట్లాడుతున్న ఏఎస్‌ఐ

నారాయణపేట రూరల్ : రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతి పౌరుడు తెలుసుకుని ఉండాలని పోలీసు అధికారులు అన్నారు. ప్రతినెల ఆఖరిరోజు జిల్లాలో సివిల్‌రైట్స్ డే నిర్వహించాలనే ఎస్పీ ఆదేశాలతో మంగళవారం ప్రతి పీఎస్ పరిధిలో ఒక గ్రామం ఎంపిక చేసి కార్యక్రమం చేపట్టారు. ఆయా గ్రామాలకు వెళ్లి చైతన్య పరిచారు. పతీ పౌరుడికి సమానత్వం, స్వేచ్ఛగా జీవించే అవకాశాన్ని రాజ్యాంగం కల్పించిందన్నారు. బీ ద, ధనిక తేడా లేకుండా అందరు సమానంగా సేవలను పొందవచ్చని చెప్పారు. ప్రార్థనా మందిరాలు, ఆస్పత్రులు, వ్యాపార కేంద్రాల్లో ఎ క్కడైన సమానంగా చూడకపోతే చర్యలు ఉంటాయన్నారు. నారాయణపేట మండలంలోని లింగంపల్లి గ్రామంలో జాతర భ ద్రతకు వెళ్లిన పోలీసులు, రెవిన్యూ సిబ్బంది అక్క డే జీపీలో తూతూ మంత్రంగా కానిచ్చారు.

మాగనూర్: మండల కేంద్రంలో పోలిసులు, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా సివిల్ రైట్స్ డే కార్యక్రమాన్ని నిర్వాహించారు. రెవెన్యూ ఆర్‌ఐ శ్రీశైలం, ఏఎస్‌ఐ అంజన్‌రావు పాల్గొన్నారు.

‘అంగన్‌వాడీ టీచర్‌పై చర్యలు తీసుకోవాలి’



వినతి పత్రం అందిస్తున్న నాయకులు

నారాయణపేట టౌన్ : గణతంత్ర దినోత్సవ వేడుకల్లో మరికల్ మండలం పల్లెగడ్డ గ్రామానికి చెందిన అంగన్‌వాడీ టీచర్ ఎస్తర్ జాతీయ జెండాను ఎగురవేయకుండా అవమానించారని ఆమెపై తగిన చర్యలు తీసుకోవాలని బజరంగ్ దళ్ పట్టణ అధ్యక్షుడు శ్రావణ్ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయం వద్ద బజరంగ్ దళ్, వీబీవీపీ నాయకులు కార్యాలయ సిబ్బందికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ జెండా ఎగురవేయకుండా, జెండాకు గౌరవ వందనం చేయకుండా వ్యహరించడంతో పాటు తమ మతం వేరు.. తమ విధానం వేరు అని గ్రామస్తులతో వ్యాఖ్యనించడం సరికాదన్నారు. కేవలం ఎస్సీ సర్టిఫికేట్ ఆధారంగా ఉద్యోగం పొందిన అంగన్‌వాడీ టీచర్‌కు కుల ధ్రువీకరణ పత్రం రద్దు చేసి, బీసీ సర్టిఫికేట్ అందచేయాలన్నారు. ఉన్నతాధికారులు విచారణ చేసి ఉద్యోగం నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.

విద్యారంగ బలోపేతానికి కృషి



మరికల్‌లో పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

- ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి
- అభివృద్ధి పనులకు శంకుస్థాపన

మరికల్: ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి అన్నారు. మరికల్‌లో మంగళవారం మన ఊరు మనబడితో పాటు ఇతర రూ.3 కోట్ల అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన ఊరు మన బడి కింద జిల్లాలో ఇప్పటికే 80 శాతం పనులు పూర్తి అయ్యాయని పేర్కొన్నారు. పాఠశాలల్లో అన్ని విధాల సౌకర్యాలను కల్పించేందుకు ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకుందన్నారు. అనంతరం కంటి వెలుగు కార్యక్రమాన్ని పరిశీలించారు. కంటి సమస్యలతో బాధపడుతున్న వారందరు తప్పకుండా కంటి పరీక్షలను చేయించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ సురేఖ, ఎంపీపీ శ్రీకళ, సర్పంచ్ గోవర్ధన్, ఎంపీటీసీలు రవి, గోపాల్, సుజాత, రాజవర్ధన్‌రెడ్డి, తిరుపతయ్య, శేఖర్, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ధన్వాడ: రాంకిష్టాయిపల్లి, కిష్టాపూర్ గ్రామంలలో పలు అభివృద్ధి పనులకు నారాయణపేట నియోజకవర్గ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. రాంకిష్టాయిపల్లి గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ కార్యాలయ భవన శంకుస్థాపన నిర్వహించారు. అనంతరం పలువురు కుర్వ కులస్థులు గొర్రెల కోసం డీడీలు కట్టినా నేటికి రాలేదని తెలియజేయగా అందుకు సంబంధించిన రసీదులను తీసుకువచ్చి ఇవ్వాలన్నారు. వెంటనే సంబంధిత మంత్రి శ్రీనివాస్‌యాదవ్‌తో మాట్లాడతానని చెప్పారు. అనంతరం కిష్టాపూర్ గ్రామంలోని పాఠశాల భవనంపై నిర్మించిన అదనపు భవనం ప్రారంభించారు. ఇందులో సర్పంచ్‌లు మాధవరెడ్డి, దామోదర్‌రెడ్డి, కోఆప్షన్ మెంబర్ వాహీద్, ఎంపీటీసీ సుధీర్ కుమార్ రావు, యువజన సంఘం అధ్యక్షులు సునీల్‌కుమార్‌రెడ్డి, ఎంపీడీఓ సద్గుణ, ఎఈ ప్రవీణ్, ఆర్‌ఐ మల్లేష్ పాల్గొన్నారు.